18MAIN_IV+01_FH_Layout 1 10/18/2023 4:58 AM Page 2

మన రాష్ట్రం మన పత్రిక

# తెలంగాణ

NAMASTE TELANGANA

**ఒక ముదిరాజ్ తల్లి నాకు పాలిచ్చి సాదింది**

“ సిద్దిపేట గడ్డ నన్ను సాదింది. పెద్దగజేసింది. చదువుజెప్పింది. నాకు రాజకీయ జన్మనిచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యేంత ఎత్తుకు నన్ను పెంచిన గడ్డ సిద్దిపేట. చింతమడకలో ఉన్నప్పుడు.. పసికూనగా అమ్మ చనుబాలు తాగే సమయంలో నా కన్నతల్లికి ఆరోగ్యం దెబ్బతిన్నది. మా ఊర్లోని ఒక ముదిరాజ్ తల్లి నాకు చనుబాలిచ్చి సాదింది. అంతటి అనుబంధం నాకు సిద్దిపేట గడ్డతోటి ఉంది. - సీఎం కేసీఆర్

UBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD www.ntnews.com /ntdailyonline



• చిందేసిన సిద్దిపేట



హరీశ్‌రావు నియోజకవర్గం సిద్దిపేటలో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాదసభకు ప్రవాహంలా హాజరైన జనవాహిని

# గులాబీ వనం

## సిద్దిపేట ఓ ఎమోషన్.. ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను

- తెలంగాణ ఉద్యమానికి పునాది వేసింది సిద్దిపేట
- అనేక పథకాల రూపకల్పనకు ఇక్కడి నుంచే స్ఫూర్తి
- ఇక్కడి నీటికష్టాలే మిషన్‌భగీరథ పథకానికి పునాది
- దళితబంధు పథకానికీ ఇక్కడి అనుభవాలే ఆధారం
- సిద్దిపేటకు అందించిన ఆరడుగుల బుల్లెట్ హరీశ్
- నేనున్నా ఇక్కడ ఇంత అభివృద్ధి చేసేవాణ్ని కాదేమో
- హరీశ్ నా మాటను, నా గౌరవాన్ని నిలబెట్టిండు
- మరోసారి రికార్డు మెజార్టీతో హరీశ్‌ని గెలిపించాలె
- సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

సిద్దిపేట యుద్ధభేరి మోగించింది. సంక్షేమ‘కారు’డి వెంటే తానున్నానని రణగర్జన చేసింది. జనసముద్రాన్ని చూసి కేసీఆరే.. ‘నియోజకవర్గ ఊళ్లల్లో ఎవరైనా ఉన్నరా? మొత్తం ఇక్కడనే ఉన్నరా?’ అంటూ ఆశ్చర్యపోయారు. ‘రక్తం.. మాంసం.. బుద్ధి.. అన్నీ ఇచ్చి నన్ను కనీ పెంచిన సిద్దిపేట మాతృభూమికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా’ అంటూ భావోద్వేగానికి లోనై చెప్తున్నప్పుడు ఆయన కంఠం కృతజ్ఞతాజేగంట మోగించింది. ‘మా నవాబ్‌సాబ్, మా తోరణాల చంద్రారెడ్డి బావ’ అని కేసీఆర్ ఊర్లు, పేర్లు చెప్తూ ఇంటింటితో తన బంధాన్ని ప్రస్తావించడంతో సభా ప్రాంగణం పులకించిపోయింది.

హైదరాబాద్, అక్టోబర్17 (నమస్తే తెలంగాణ): సిద్దిపేట వెతలే తెలంగాణ ఉద్యమానికి పునాది అని బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ‘చింతమడకలో ఉన్నప్పుడు.. నా కన్నతల్లికి ఆరోగ్యం దెబ్బతింటే.. మా ఊర్లోని ఒక ముదిరాజు తల్లి కూడా నాకు చనుబాలిచ్చి సాదింది. అంతటి అనుబంధం ఈ సిద్దిపేట గడ్డతోటి ఉంది’ అని భావోద్వేగానికి గురయ్యారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో సిద్దిపేటలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. సిద్దిపేటతో తనకున్న అనుబంధాన్ని, గత అనుభవాలను స్మరించుకొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాలకు సిద్దిపేటలో ఎదురైన అనుభవాలే ప్రేరణ అని వివరించారు. హరీశ్‌రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి గత రికార్డులను తిరగరాయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ‘నియోజకవర్గంలో ప్రజలెవరైనా ఉన్నారా.. అంతా ఇక్కడే ఉన్నారా? అన్నంతగా

› 9వ పేజీలో

• హరీశ్.. ఆరడుగుల బుల్లెట్టు



మంగళవారం సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ విజయ సంకేతం.. హరీశ్‌రావు అభివాదం



మంగళవారం ఢిల్లీలో జరిగిన జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ముర్ము నుంచి జాతీయ ఉత్తమ నటుడి పురస్కారాన్ని అందుకుంటున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్

# భాగ్యలక్ష్మీ.. రేవంత్‌కు ముడుపులు నిజం

## అమ్మవారి ముందు రెబెల్స్ ప్రమాణం

- టికెట్లు ఇస్తానని ఒక్కొక్కరి నుంచి 10 కోట్లు, 5 ఎకరాలు తీసుకున్నడు
- అమ్మవారి ఎదుట కాంగ్రెస్ ఉప్పల్, బహదూర్‌పురా నేతల ప్రమాణం
- నిజం లేకుంటే రేవంత్ 24 గంటల్లో భాగ్యలక్ష్మి అమ్మవారి ఎదుట ప్రమాణం చేయాలని సవాల్
- చేవెళ్ల, గోషామహల్‌లోనూ అసమ్మతి

కాంగ్రెస్‌లో అసమ్మతి జ్వాల ఇప్పట్లో ఆరేలా కనిపించడం లేదు. టికెట్ల లొల్లి రోజురోజుకూ ముదురుతున్నది. మొదటి జాబితాకే అసమ్మతివాదులు రోడ్లపైకి వచ్చారు. ‘రేవంత్ హఠావో.. పీసీసీ బచావో’ అంటూ నినదిస్తున్నారు. టికెట్ల కేటాయింపుల్లో ముడుపులు ముట్టలేదని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేయాలని రెబల్స్ రేవంత్‌కు సవాల్ విసిరారు. మంగళవారం భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రమాణం చేసిన ఉప్పల్, బహదూర్‌పురా కాంగ్రెస్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, ఖలీల్‌బాబా.. రేవంత్ కూడా తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్‌లో టికెట్ల లొల్లి రోజురోజుకు ముదురుతున్నది. రేవంత్‌పై అసంతృప్తి పరులు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. రేవంత్ హఠావో.. పీసీసీ బచావో అంటూ నినాదాలు చేస్తున్నారు. టికెట్ల కేటాయింపుల్లో అక్రమాలు లేవంటూ చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ప్రమాణం చేయాలని టికెట్లు దక్కనివారు రేవంత్‌కు సవాల్ విసిరారు. మంగళవారం ఉప్పల్, బహదూర్‌పుర నుంచి కాంగ్రెస్ టికెట్లు ఆశించిన అభ్యర్థులు రాగిడి లక్ష్మారెడ్డి, ఖలీల్‌బాబా తమ క్యాడర్‌తో కలిసి వచ్చి భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ టికెట్ కేటాయించేందుకు ఒక్కో

› 2వ పేజీలో

## సీఎం పదవి నన్ను కోరుకుంటున్నది: జానా

- హఠాత్తుగా పదవి వస్తే కాదనను
- నా కొడుకు రాజీనామా చేస్తాడు
- ఆర్నెల్లలో నేను ఎమ్మెల్యే అవుతా

› 2

## వలస వచ్చిన వారికంటే మేము హీనమయ్యామా!

- కాంగ్రెస్ సీనియర్ల ఆక్రోశం
- షబ్బీర్, పొన్నం, కొండా ఆగ్రహం
- యాష్కీ ఇంట్లో సమావేశం

› 2